# డీఏడీ బ్యాడ్మింటన్ టోర్నీ షురూ




కంటోన్మెంట్: ఆలిండియా డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ (డీఏడీ) బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. ఈ పోటీలను అడిషనల్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (డీఏఎస్‌సీబీ) వైస్ చైర్మన్ పీఎన్ సుకుల్ ప్రారంభించారు. సికింద్రాబాద్‌లోని ఆర్‌ఆర్‌సీ గ్రౌండ్స్‌లో జరిగే ఈ టోర్నీలో మొత్తం 145 మంది క్రీడాకారులు తలపడుతున్నారు. వీరిలో 39 మంది మహిళా క్రీడాకారులు ఉన్నారు. ఈ సందర్భంగా డీఏఎస్‌సీబీ వైస్ చైర్మన్ సుకుల్ మాట్లాడుతూ క్రీడలు ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటైన డీఏఎస్‌సీబీలో ప్రతియేటా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఎస్‌సీబీ దక్షిణ భారత రీజియన్ సభ్యులు డాక్టర్ ఎం. ఆంజనేయులు, తెలంగాణ- ఆంధ్ర సబ్ ఏరియా జీఓసీ మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాసరావు, ఐటీ-ఎస్‌డీసీ కంట్రోలర్ వై. రాజారెడ్డి, ఆర్ అండ్ డీ కె. వెంకట్రావు, ఐఎఫ్ఏ (ఈఎన్‌సీ) ఎం. శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Scanned by CamScanner